# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023

MAHABUBABAD

పేజీలు : 12
PAGES






భూపాలపల్లిలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సారయ్య

## ములుగు, భూపాలపల్లికి

# జననేత

నేడు రెండు నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు

- సభా స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ పోచంపల్లి
- భద్రత కట్టుదిట్టం చేసిన చేసిన పోలీసులు
- పకడ్బందీగా పార్కింగ్ స్థలాలు
- లక్షలాదిగా తరలిరానున్న ప్రజలు, అభిమానులు, బీఆర్‌ఎస్ శ్రేణులు
- గులాబీమయమైన రెండు నియోజకవర్గాలు

2

*'కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డం.. కరెంటు ఉండక, నీళ్లు పారక పొలాలు ఎండి పడ్డినం.. ఆరుగాలం కష్టం చేతికి రాక గుడ్లళ్ల నీళ్లు గుడ్లళ్లనే కుక్కుకున్నం. ఆ రోజులు తలుసుకుంటెనే భయమైతాంది.. అవి పీడదినాలు. మళ్ల ఆ రోజులు రావద్దని కోరుకుంటున్నం. బీఆర్ ఎస్ పాలనలోనే ఎవుసం మంచిగైంది. రైతులకు ఏంకావాల్నో తెలిసిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండుడు మా అదృష్టం.. ఆగంజేసే కాంగ్రెస్ వద్దు.. అండగ ఉన్న బీఆర్ఎస్‌కే మా మద్దతు' అని రైతులు, ప్రజలు ముక్త కంఠంతో చెబుతున్నారు. మూడు గంటల కరెంటు వ్యవసాయానికి ఏ మూలకూ సరిపోదని, 24గంటల కరెంటు ఉంటేనే ఏటైముకు నీళ్లు పెట్టాలన్నా వీలుగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఇక ధరణిని లేకుండజేస్తామని అంటున్న కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరని, దళారుల రాజ్యం వస్తే చీకటి రోజులేనని ఘంటాపథంగా చెబుతున్నారు.*

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 23

- మూడు గంటల కరెంటు ఏ మూలకూ సరిపోదు
- ధరణి వద్దంటున్న ఆ పార్టీని ఎవరూ నమ్మరు
- దళారుల రాజ్యం రానే వద్దు
- మునుపటి రోజులు చీకటి రోజులే
- స్పష్టం చేస్తున్న రైతులు, ప్రజలు
- అండగ ఉన్న బీఆర్ఎస్‌కే మద్దతంటూ జేజేలు



# కాంగ్రెస్‌తో ఆగమే..

ఆ పార్టీ వద్దు..
ఆ కష్టాలు వద్దు

రేవుకచ్చిన ఎవుసాన్ని ఖరాబు చేయద్దు

- మధ్య పేజీలో

## మరో ఐదేళ్లు సేవచేసే భాగ్యం కల్పించండి

- కోట్లాది నిధులతో డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా..,  మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్‌ను నిలదీయండి
- బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్
- డోర్నకల్‌లో ఐదువేల మందితో భారీ ర్యాలీ

12



డోర్నకల్‌లో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను గజమాలతో సన్మానిస్తున్న వీరన్న, విద్యాసాగర్

## 10హెచ్‌పీ మోటర్లంటే రైతులు తట్టుకుంటరా?

మహబూబాబాద్, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ) : బోర్లకు 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే రైతులు తట్టుకుంటరా? అసలు కాంగ్రెసోళ్లకు ఎవుసం మీద అవగాహన ఉందా? 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే లక్షల్లో ఖర్చవుతుంది. ఇంత భారాన్ని రైతులు భరించలేరు. దీనికి తోడు మూడు గంటల కరెంటు ఇస్తే రైతులందరూ ఒకేసారి మోటర్లు ఆన్‌చేస్తరు. ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పడి కాలిపోతయి. మళ్లీ వాటిని బాగు చేయించడం రైతులకు ఇబ్బంది. ఇదంతా అవసరమా. తెలంగాణ సర్కారు ఇప్పుడిస్తున్న 24 గంటల కరెంట్‌తో 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు మంచిగ నడుస్తున్నయి. పొలాలకు సరిపడా నీళ్లు పారుతానయ్. నా దగ్గరికి ఎక్కువగా సన్న, చిన్న కారు రైతులే వస్తుంటారు. వీరు ఎకరం, రెండు, మూడు మూడెకరాలలోపు భూమి ఉన్న రైతులే. వాళ్లకు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టడం ద్వారా లాభం ఉండదు. 10 హెచ్‌పీ మోటర్లు కాలిపోతే రిపేర్ చేయడానికి మన దగ్గర మెకానిక్‌లు కూడా లేరు. కాంగ్రెసోళ్లకు ఎవుసం మీద అవగాహన లేక ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నరు. సీఎం ఇప్పుడిస్తున్న 24గంటల కరెంటే కరెక్ట్. రైతులకు ఇది సరిపోతది.

– షేక్ బాషుమియా, సీనియర్ మోటర్ మెకానిక్, మహబూబాబాద్



## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- సీఎం కేసీఆర్ సహకారంతో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

12లో



## తెలంగాణకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు..

12

- కాంగ్రెస్ గెలిచిన కర్ణాటక రాష్ట్రం ఆగమైంది..
- కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిండు..
- అభివృద్ధిని చూసి ఓటు వేయండి..
- మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే..  మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ మున్సిపాలిటీ 34వ వార్డులో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి, చిత్రంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్



నీర్మాలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి